క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు కస్తూర్బా విద్యార్థినులు



విద్యార్థినికి ఆర్థిక సాయం అందిస్తున్న గిరిజన సంఘం నాయకులు

రఘునాథపాలెం: రఘునాథపాలెంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు ఇంటర్ విద్యార్థినులు సంజులత, పి.అజిత రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వై.లత తెలిపారు. గురువారం నుంచి మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తిలో జరుగుతున్న పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న విద్యార్థినులకు మండల గిరిజన సంఘం నాయకులు గుగులోత్ లక్ష్మణ్, బానోత్ భద్రులు ఆర్థిక సాయం అందించినట్లు ఎస్‌ఓ తెలిపారు. అనంతరం ఎంపికైన విద్యార్థినులను ఎస్‌ఓ, పీఈటీ ఎస్.నాగేంద్రమ్మ, గిరిజన సంఘం నాయకులు తదితరులు అభినందించారు.

వైఎస్సార్‌టీపీ టికెట్ కోసం దరఖాస్తు



దరఖాస్తు చేస్తున్న తుంపాల కృష్ణ మోహన్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌టీపీ తరఫున పోటీ చేసేందుకు తనకు టికెట్ ఇవ్వాలని గురువారం హైదరాబాద్‌లో వైఎస్సార్‌టీపీ అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, ఆఫీస్ ఇన్‌చార్జ్ లింగారెడ్డిలకు వైఎస్సార్‌టీపీ ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జ్ తుంపాల కృష్ణ మోహన్ దరఖాస్తు చేసుకున్నారు. తనకు టికెట్ ఇవ్వడం ద్వారా బీసీ సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజిక వర్గాల వారు మద్దతు ఇస్తారని తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

తిరుమలాయపాలెం: మండలంలోని గోల్‌తండాలో గురువారం పేకాట ఆడుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. గ్రామంలోని శ్మశానవాటిక వద్ద పేకాట ఆడుతున్న వీరిని అదుపులోకి తీసుకుని రూ.700 నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కిరణ్‌కుమార్

ఖమ్మంరాపర్తినగర్: నగరంలోని శాంతినగర్ మిషన్ హాస్పటల్ ప్రాంగణంలో పల్లా జాన్ రాములు 85వ జయంతి సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని పల్లా కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరం ఐదు రోజుల పాటు కొనసాగుతుందని, తొలుత పల్లా జాన్‌రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొత్తం 300 మందికి వివిధ రకాల పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. డాక్టర్ రఘు, చందన, సాయి, సంపత్‌కృష్ణ, మిషన్ ఆస్పత్రి మేనేజర్ కృష్ణకుమారి, చిలకబత్తిని కనకయ్య, స్పందన, లక్ష్మి, సుజాత, అబ్రహం, సత్యనారాయణ, గిరి, జగన్, సురేష్ ఉన్నారు.

సంతాపం..

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ మృతి పట్ల మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్రలు గురువారం సంతాపం ప్రకటించారు. ఎంపీలు మంత్రికి ఫోన్ చేసి పరామర్శించి మంజులమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

పోలీసుల విస్తృత తనిఖీ

నేలకొండపల్లి: మండలంలోని కొంగర క్రాస్ రోడ్డు వద్ద అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఏర్పాటు చేయగా.. నేలకొండపల్లి బౌద్ధక్షేత్రం వద్ద రూ.2.80 లక్షల నగదును పోలీసులకు లభించడంతో నిఘాను మరింత పటిష్టం చేశారు. ఈక్రమంలో చెక్‌పోస్టును గురువారం నేలకొండపల్లి తహసీల్దార్ ఎస్.శ్వేత, ఎంపీడీఓ కె.జమాలరెడ్డిలు పరిశీలించి పలు సూచనలు చేశారు.

నగరంలో సినిమాలు

తిరుమల	స్కంద
వినోద	చిన్నా 800
సాయిరాం	యూనివర్సిటీ
ఆదిత్య	మ్యాడ్
శ్రీనివాస	చంద్రముఖి 2
సుందర్	మిస్టరీ

– ఖమ్మంగాంధీచౌక్

వెల్లివిరిసిన సంప్రదాయం

పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని గురువారం మండలాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటలు ఆడి, పాటలు పాడి సందడి చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు బతుకమ్మ పండగ విశిష్టత, సంప్రదాయాన్ని విద్యార్థులకు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంక్రైం: శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న స్కూల్ చైర్‌పర్సన్ హృదయ్‌మీనన్, సీపీ విష్ణు ఎస్ వారియర్



త్రివేణిలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యం, చిన్నారులు



రెజొనెన్స్ శ్రీనగర్‌లో.. కేఎంసీ మేయర్ నీరజ, పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, కృష్ణవేణి



వీడీవోస్ కాలనీలోని రెజొనెన్స్ పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో డైరెక్టర్ నీలిమ తదితరులు



ఖమ్మంరూరల్: బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడుతున్న విద్యార్థులు



తిరుమలాయపాలెం: దమ్మాయిగూడెం సరస్వతి విద్యాలయంలో..



ఖమ్మం: బాలాజీనగర్ పాఠశాలలో.. బతుకమ్మలతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు



కూసుమంచి: జెడ్పీ ఉన్నత పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు

ఆరు గ్యారంటీలనూ అమలు చేస్తాం

ఖమ్మంవన్‌టౌన్/కామేపల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావీద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్ జి.రవి అన్నారు. గురువారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 40వ డివిజన్‌లో జావీద్, కామేపల్లి మండలం పొన్నేకల్, బర్లగూడెం గ్రామాల్లో రవి తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించిన సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని, బీజేపీ, బీఆర్‌ఎస్‌లు కాలం చెల్లిన పార్టీలు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లకావత్ సైదులు, మలీదు వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు అబ్బాస్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కొట్టెముక్కల నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు గింజల నర్సిరెడ్డి, నాగేశ్వరరావు, అశోక్, నాగండ్ల వెంకటేశ్వర్లు,ఎల్లమ్మ, అప్పమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంవన్‌టౌన్: ప్రచారం చేస్తున్న జావీద్

'కలుపుకుని పోయే పార్టీకే మద్దతు'



సమావేశంలో మాట్లాడుతున్న సంజీవరావు

ఖమ్మంఅర్బన్: తమను కలుపుకొని పోయే పార్టీకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన పూర్తి మద్దతు ఉంటుందని మహాసేన జిల్లా అధ్యక్షుడు మంద సంజీవరావు పేర్కొన్నారు. గురువారం నగరంలోని ప్రశాంతినగర్‌లో గల సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో బలంగా నాటుకుపోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యత చాపకింద నీరులా బలంగా ఓటుబ్యాంక్ కలిగి ఉందన్నారు. రెండు, మూడు రోజుల్లో కోర్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి మా మద్దతు ఏ రాజకీయ పార్టీకి ఇస్తామనేది తెలియజేస్తామ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాసేన ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు బండారి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్, అధ్యక్షులు మారపాక పృథ్వి, వడకాల ప్రవీణ్, కంచర్ల దయాకర్, చిన్ని డేవిడ్, వెగ్గలం ఇమ్మానుయేల్, ఖమ్మం నియోజకవర్గ ఉపాధ్యక్షులు రవి కిరణ్, పగిడిపల్లి రావూరి పాల్‌చారి, మంద గోపాల్ రావు , సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసీహెచ్‌లో లీకుల పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మం వైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలోని మాతా,శిశు ఆరోగ్యం కేంద్రం భవనంలో పైన ఉన్న రెండు అంతస్తుల నుంచి మరుగుదొడ్లకు సంబంధించిన వాడకం నీరు లీకులవూ దుర్వాసన వెదజల్లుతోంది. దీనిపై 'సాక్షి'లో గురువారం ''ఎంసీహెచ్‌లో లీకులు''అనే కథనం ప్రచురితం కావడంతో ఆస్పత్రి సూపరింటిండెంట్ బి.వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, ఆర్‌ఎంఓలు బి.శ్రీనివాసరావు, డాక్టర్ రాంబాబు స్పందించి భవనంలో ఎక్కడెక్కడ లీకులు ఉన్నాయో పరిశీలించారు. అనంతరం కాంట్రాక్టర్‌ను పిలిపించి వెంటనే నీరు లీకులు కాకుండా సరిచేయాలని ఆదేశించారు.



లీకులను పరిశీలిస్తున్న అధికారులు

మా ఓటు పువ్వాడకే.. ఎవరూ రాకండి



ఫ్లెక్సీ, బీఆర్‌ఎస్ జెండాతో అనిల్, తదితరులు

'మా మాతంగి ఫ్యామిలీలో ఓట్లు 13 ఉన్నాయి. మా ఇంటికి ఇతర పార్టీ వాళ్లు రాకూడదు. మా ఓట్లు అన్నీ పువ్వాడ అజయ్‌కుమార్ గారి కారు గుర్తుకే' అంటూ ఖమ్మం 29వ డివిజన్‌కు చెందిన మాతంగి అనిల్‌కుమార్ తన ఇంటి ఎదుట ఫ్లెక్సీ ఏర్పాటుచేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన పువ్వాడ అజయ్‌కే తమ ఇంట్లోని అందరి ఓట్లు వేయనున్నట్లు ఆయన తెలిపారు.

– ఖమ్మం మయూరిసెంటర్

'డేర్'లో ఫ్రెషర్స్ డే వేడుకలు

ఖమ్మంరూరల్: మండలంలోని సత్యనారాయణపురంలో గల డేర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ..ప్రతీ విద్యార్థి కళాశాలలో చదువు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగ పత్రంతో బయటకు వెళ్లాలనే లక్ష్యంతో కళాశాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవిచంద్ర, కె.సాజుద్దిన్, డిప్లొమా కోఆర్డినేటర్ ప్రభాకర్, బీటెక్ కోఆర్డినేటర్ రమేశ్, అధిపతులు పుల్లయ్య, ప్రవీణ్, వెంకట్, ప్రసన్న, సందీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలి



సమావేశంలో మాట్లాడుతున్న కే.వీ.రెడ్డి

నేలకొండపల్లి: బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి కే.వీ.రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మండ్రాజుపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 24 గంటలు నిరంతరం విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పి కనీసం నాలుగైదు గంటలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపించారు. లోహోల్టేజ్ కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయన్నారు. నిరంతరం విద్యుత్‌ను అందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జోన్ కన్వీనర్ కట్టికోల వెంకటేశ్వర్లు, మండల నాయకులు పెద్దిరాజు నర్సయ్య, పచ్చిపాల వెంకటేశ్వర్లు, చింతల పాటి భాస్కర్, కొలికపొంగు వెంకటనర్సయ్య, వెంకన్న, జి.మధు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

రఘునాథపాలెం/ఖమ్మంఅర్బన్: రఘునాథపాలెం మండలంలోని బూడిదంపాడుకు చెందిన నామా నాగమణి ఇటీవల మృతి చెందగా.. గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా గురువారం కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయమందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి నర్సింహారావు, కల్యాణపు నర్సయ్య, వార్డు సభ్యులు మంద గోపి, కూరపాటి మధు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్ కుటుంబానికి..

ఖమ్మం నగరానికి చెందిన టూ వీలర్ మెకానిక్ దారాల వెంకన్న గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం ఈనేపథ్యాన మెకానిక్ యూనియన్ ద్వారా మృతుడి భార్యకు రూ.55 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వంగాల కొండలరావు, క్రిష్ణరెడ్డి, సాంబిరెడ్డి, అన్వర్, నరిసింహారావు, కేసర్, క్రిష్ణ శివరామకృష్ణ మురళి, నాగేశ్వరరావు, చారి, రామారావు, లాలయ్య, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్: మున్నూరుకాపుల న్యాయమైన హక్కులను బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య రాష్ట్ర మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. గురువారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యుడు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్రల నాయకత్వంలో కొండా దేవయ్య ప్రగతి భవన్‌లో కేటీఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో సుమారు 50 లక్షల జనాభాతో బలమైన సామాజిక వర్గంగా ఉండి వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న తమ పిల్లలు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పురోగతి సాధించలేకపోతున్నారని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్ కోసం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రతి ఏడాది రూ.5,000 కోట్ల నిధులు కేటాయించాలని, హాస్టల్ భవనాల కోసం రెండు ఎకరాల భూమితో పాటు రూ.5 కోట్లు కేటాయించాలని కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. దశాబ్ద కాలంగా తమ న్యాయమైన హక్కుల సాధన కోసం శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఉన్నారు.

ఇల్లెందు నుంచి పోటీకి సీపీఎం సిద్ధం



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

కామేపల్లి: రానున్న ఎన్నికల్లో సీపీఎం పార్టీ ఇతర ఏ పార్టీలతో పొత్తు కుదరకపోతే ఇల్లెందు నియోజకవర్గం నుంచి పోటీకీ సిద్ధంగా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శాంతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లెందు నియోజకవర్గంలో వామపక్ష పార్టీలకు ఆదరణ ఉందని, గెలుపు, ఓటములు నిర్ణయించే శక్తి సీపీఎంకు ఉందన్నారు.స్థిరమైన రాజకీయ అభిప్రాయాలు కలిగిన వారికి ఓటు వేయాలనే అభిప్రాయం వ్యక్తం అవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, బాదావత్ శ్రీనివాస్, రాయల సత్యనారాయణ, హుస్సేన్, నాగేశ్వరరావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రం

కామేపల్లి: మండలంలో కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ పరిధి అబ్బాసుపురంలో అంగన్‌వాడీ కేంద్రం గురువారం తెరుచుకోలేదు. అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మి తనకు రెండు రోజులు సెలవు కావాలని గురువారం ఉదయం లేఖను కామేపల్లి ఐసీడీఎస్ వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేయగా, సీడీపీఓ, సూపర్‌వైజర్‌కు సమాచారం ఇవ్వలేదని తెలిసింది. అయితే, వారు కూడా సెలవు ఇస్తున్నట్లు చెప్పకపోగా ఉదయం 10 గంటలకు సూపర్‌వైజర్ పార్వతి వచ్చేసరికి కేంద్రం మూసి ఉంది. అప్పటికే చిన్నారుల తల్లులు, గర్భిణులు వెళ్లిపోవడంతో సూపర్‌వైజర్ వెంటనే టీచర్‌కు ఫోన్ చేస్తే భోజనం వడ్డించాలని ఆయాకు చెప్పినట్లు వెల్లడించింది. ఆమెకు ఫోన్ చేస్తే ఆరోగ్యం బాగా లేదని చెప్పింది. చివరకు ఒంటి గంట తర్వాత ఆయా వచ్చి భోజనం సిద్ధం చేసి లబ్ధిదారులకు వడ్డించడం గమనార్హం.

బీఆర్‌ఎస్‌ను వీడిన 40 కుటుంబాలు



పార్టీకి రాజీనామా చేసిన బీఆర్‌ఎస్ నాయకులు

కామేపల్లి: తాళ్లగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల నాయకుడు పుచ్చకాయల కోటయ్య ఆధ్వర్యాన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు గురువారం ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా తాళ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల తాళ్లగూడెం బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ కమిటీని ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ భర్త హరిసింగ్‌నాయక్ ఏక పక్షంగా ప్రకటించడం పట్ల తాము మనస్తాపం చెందామని, బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన తమకు ప్రాధాన్యత కల్పించకుండా ఎమ్మెల్యే తీవ్ర అన్యాయం చేశారని, ఎమ్మెల్యే వైఖరి నచ్చకనే పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు అందకుండా అన్యాయం చేశారన్నారు. పుచ్చకాయల రామకృష్ణ, సింగం వెంకన్న, ఎర్రబోయిన ప్రభాకర్, గోకల ఉపేందర్, పాముల సురేష్, సింగం వెంకట్రామ్, నక్క రాజు, తుపాకుల నాగన్న, పుచ్చకాయల నందు, రామస్వామి, వెంకయ్య, గురవయ్య, సత్యమయ్య, గోకర సీతారాములు, సింగం లింగమ్మ, తుపాకుల రమణ తదితరులు పార్టీకి రాజీనామా చేసిన వారిలో ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీఓ



పరిశీలిస్తున్న ఎంపీడీఓ విజయభాస్కరరెడ్డి

కామేపల్లి: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మండలంలోని గరిడేపల్లి ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ విజయభాస్కరరెడ్డి గురువారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్, మంచినీటి సౌకర్యాలు తదితర సౌకర్యాలను పరిశీలించాక ఇటు ఎన్నికల సిబ్బందికి అటు ఓటర్లతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, నాగిరెడ్డి, దేవాసింగ్, మాలోత్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై విస్తృత ప్రచారం



రఘునాథపాలెం: ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న బూత్ లెవల్ అధికారులు

నేలకొండపల్లి/రఘునాథపాలెం: రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మండలాల్లోని పలు గ్రామాల్లో బీఎల్‌ఓలు ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. గురువారం నేలకొండపల్లిలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్ ఆధ్వర్యాన, రఘునాథపాలెంలో బూత్ లెవల్ అధికారులు తహసీల్దార్ విల్సన్‌బెన్నీ ఆధ్వర్యాన మొబైల్ యాప్‌పై ఇంటింటా తిరుగుతూ ప్రచారం ఓటర్లకు వివరిస్తున్నారు. ఓటు ప్రధాన్యతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ పోలింగ్ కేంద్రాల్లో నూరుశాతం పోలింగ్ అమలయ్యేలా చూడాలని సూచించారు.

ఉపాధి హామీ పని దినాలు పెంచాలి



కామేపల్లి: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కామేపల్లి/ఖమ్మంఅర్బన్: ఈజీఎస్ ఉపాధి హామీ పని దినాలు 200లకు పెంచాలని మండల వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన గురువారం రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని, పేదలకు ఉపాధి అందించకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు.కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ పథకం డబ్బులు పక్క దారి మళ్లించి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కార్మికులకు రోజు రూ.600 కూలీ చెల్లించాలని, పని చేసే ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు గద్దల రత్తమ్మ, వ్య.కా.సం. జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, వ్య.కా.సం. అర్బన్ మండల కమిటీ కార్యదర్శి తీగల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యుడు నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు రాంబాబు, గొల్లగూడెం రామ్మూర్తి, మండల కార్యదర్శి బాదావత్ శ్రీను, ఎర్పుల శాంతయ్య, హుస్సేన్, నాగేశ్వరరావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.